క్లుప్తంగా

ముగిసిన కల్యాణోత్సవాలు



స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న పండితులు

మొగల్తూరు : స్థానిక దయాల్‌దాస్‌పేటలో ఉన్న శ్రీ భూసమేత వేకటేశ్వర స్వామివారి వార్షిక కల్యాణోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. గత ఆరు రోజులుగా స్వామి వారి వార్షిక కల్యాణోత్సవాలు నిర్వహించిన పండితులు ఆఖరి రోజు సోమవారం స్వామి వారికి చక్రస్నానం, అనంతరం వసంతోత్సవాన్ని ఘనంగా జరిపారు.

వైభవంగా తిరునక్షత్ర ఉత్సవాలు



అగ్రహార ఉత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: ఎంబేరుమనార్ స్వామి తిరునక్షత్ర ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీఆదికేశవస్వామివారి బ్రహ్మోత్సవాల అనంతరం జరుగుతన్న ఈ ఉత్సవాలు ఆద్యంతం వైభవంగా నిర్వహిస్తున్నారు. నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో ఉత్సవాలను పురస్కరించుకుని స్వామివారు వాహనాల్లో తిరువీధుల్లో ఊరేగిన అనంతరం తీర్థ ప్రసాదాల వినియోగం జరుగుతున్నాయి. సోమవారం స్వామి వారు ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం బాలభోగం, సాయంత్రం తిరుమంజనం, లీలా విభూతి ఉత్సవం తదితర ఉత్సవాన్ని సైతం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం రాత్రి రాజాధిరాజ వాహనోత్సవం నిర్వహించారు. రాత్రికి తిరువాయ్ మొళిసేవ, తీర్థ ప్రసాదవినియోగం చేశారు. ఆలయ ధర్మకర్తలు పుప్పాల ఆదినారాయణ, వెంకట కృష్ణారావు, ఈఓ చాగంటి సురేష్‌నాయుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

టీడీపీ దొంగ హామీలను నమ్మవద్దు



16 వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శారదావాణి

నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే కచ్చితంగా అమలు చేస్తారని నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు సతీమణి శారదావాణి ఓటర్లకు చెప్పారు. భర్త గెలుపు కోరుతూ శారదావాణి సోమవారం పట్టణంలోని 16వవార్డులో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కచ్చితంగా అమలు చేసే అంశాలనే మేనిఫెస్టోలో పెట్టారన్నారు. మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే పథకాలన్నీ అమలవుతాయని చెప్పారు. టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో భూటకమన్నారు. దొంగ హామీలతో చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ అంటూ మహిళలను మోసం చేశారని గుర్తు చేశారు. ముదునూరి గత ఐదేళ్ల నుంచి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డారని చెప్పారు. నియోజకవర్గం రూపురేఖలు మారే విధంగా అభివృద్ధి పనులు చేసి చూపించారని వివరించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలని, ముదునూరి ప్రసాదరాజును మరోసారి ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలనిలన్నారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

నరసాపురంలో నీటి సమస్యలకు చెక్

- స్పెషల్ డ్రింకింగ్ ప్రాజెక్ట్‌తో మారనున్న పరిస్థితి
- రూ.81.81 కోట్లతో మంచినీటి పైప్‌లైన్స్ ప్రక్షాళన
- రూ.61.81 కోట్ల పనులు ప్రారంభం
- టెండర్ దశలో రూ.20 కోట్ల పనులు



భారీ విస్తీర్ణంలో ఉన్న నరసాపురం మంచినీటి కుళాయిచెరువు

నరసాపురం : నరసాపురం మున్సిపాలిటీలో మంచి నీటి సరఫరాల సమస్యలను తీర్చేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కీలక చర్యలను చేపట్టింది. పాత పైప్‌లైన్‌లను పూర్తిగా ఆధునికీకరించడంతో పాటుగా అదనంగా ఓహెచ్‌ఆర్‌ల నిర్మాణం చేపట్ట దానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నవంబర్‌లో నిర్ణయం తీసుకుంది. దీంతో మున్సిపాలిటీలో రూ.81.81 కోట్లతో చేపట్టనున్న స్పెషల్ డ్రింకింగ్ ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. ముందుగా ప్రాజెక్ట్ నిమిత్తం రూ.61.81 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ రూ.61.81 కోట్ల పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయ్యింది. దీంతో పట్టణంలో ప్రస్తుతం నాలుగుచోట్ల చేపట్టిన ఓహెచ్‌ఆర్‌ల నిర్మాణాలు పూర్తికావచ్చాయి. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రయత్నంతో ప్రభుత్వం మరో రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ రూ.20 కోట్ల పనులకు టెండర్లు పిలిచారు. మొత్తంగా రూ.81.81 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి సాంకేతిక అనుమతులు ఇస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ రెండేళ్ల క్రితమే జీవో నెంబర్–15 విడుదల చేసింది. ఈ ప్రాజెక్ట్‌తో 50 ఏళ్ల దీర్ఘకాల మంచినీటి సరఫరా సమస్యలకు పరిష్కారం లభించనుంది.

పైప్‌లైన్స్‌తోనే అసలు సమస్య

జిల్లాలో ఎక్కడా లేని విధంగా పట్టణంలో 70 ఎకరాల భారీ విస్తీర్ణంలో మంచినీటి చెరువు ఉంది. మంచినీటి చెరువులో ఎప్పుడూ 586 మిలియన్ లీటర్ల నీరు అందుబాటులో ఉంటుంది. మంచినీటి సరఫరాకు మూడు రిజర్వాయర్లు ఉన్నాయి. 60 వేల జనాభా ఉన్న పట్టణంలో 8,760 గృహ



పంజా సెంటర్‌లో పైప్‌లైన్ లీకేజ్‌కు మరమ్మతులు చేస్తున్న దృశ్యం (ఫైల్)

కుళాయి కనెక్షన్లు, 120 పబ్లిక్ కుళాయిలు, 596 వాణిజ్య కనెక్షన్లు ఉన్నాయి. పుష్కలమైన నీటి వనరులు ఉన్నా కూడా కుళాయిల ద్వారా సమృద్ధిగా నీరందించలేని పరిస్థితి. అయితే అసలు చిక్కంతా పైప్‌లైన్స్ శిథిలం కావడం వల్లే వస్తోంది. పైప్‌లైన్లు బాగోలేకపోవడంతో తక్కువ ప్రెజర్‌తో నీటిని వదులుతారు. దీంతో కుళాయిల ద్వారా నీళ్లు సవ్యంగా రావడం లేదు. ఒకవేళ ఎక్కువ ప్రెజర్‌తో నీటిని వదిలితే పైప్‌లైన్స్‌కు ఇంకా పెద్దసంఖ్యలో లీకేజ్‌లు ఏర్పడే పరిస్థితి ఉంది. 1956లో మున్సిపాలిటీ ఏర్పడింది. 50 ఏళ్ల క్రితం నిర్మించిన పైప్‌లైన్‌లను ఆధునికీకరించాలనే ఆలోచన గతంలో ప్రభుత్వాలు చేయలేదు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కృషితో ఇప్పటికి మంచినీటి సరఫరా మెరుగుదలకు స్పెషల్ ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుంది.

స్పెషల్ డ్రింకింగ్ ప్రాజెక్ట్ స్వరూపం

పట్టణంలో ప్రస్తుతం 3 ఓహెచ్‌ఆర్‌లు ఉన్నాయి. స్పెషల్ ప్రాజెక్ట్‌లో భాగంగా మరో నాలుగు ఓహెచ్ ఆర్‌ల నిర్మాణం చేస్తున్నారు. ప్రస్తుతం 96 కిలోమీటర్లు మేర పైప్‌లైన్‌లు ఉన్నాయి. వీటిలో 40 కిలోమీటర్లు మేర పైప్‌లైన్‌లు పూర్వం ఎప్పుడో వేసినవే. వాటిని పూర్తిస్థాయిలో ఆధునికీకరిస్తారు. దీనికి



పట్టణంలో రైల్వేస్టేషన్ ప్రాంతంలో పూర్తి కావచ్చిన ఓహెచ్ఆర్ నిర్మాణం

తోడుగా కొత్తగా దాదాపు మరో 30 కిలోమీటర్లు మేర శివారు ప్రాంతాలకు పైప్‌లైన్‌లు నిర్మించనున్నారు. నీటిశుద్ధి కేంద్రాన్ని పూర్తిస్థాయిలో ఆధునికీకరించబోతున్నారు. ముందుగా 1 నుంచి 9 వరకూ వార్డుల్లో పనులు మొదలు పెట్టాలని నిర్ణయించారు.

మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఉండవు



నరసాపురంలో భారీ విస్తీర్ణంలో మంచినీటి చెరువు ఉంది. కానీ పైప్‌లైన్స్ శిథిలం కావడం వల్లే ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఈ సమస్య పరిష్కరించేందుకు రూ 81.81 కోట్లతో పట్టణంలో స్పెషల్ డ్రింకింగ్ ప్రాజెక్ట్ చేపట్టాం. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశారు. చాలా ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్‌లు నిర్మిస్తున్నాము. ఇక వేసవిలో కూడా నీటి ఇబ్బంది అనేది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

–ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ చీఫ్‌విప్

మొగల్తూరులో పోలీసుల కవాతు



మొగల్తూరులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మొగల్తూరు : ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరిగేలా ప్రజలంతా సహకరించాలని ఎస్సై కె.వెంకటరమణ పిలుపునిచ్చారు. మొగల్తూరు గ్రామంలోని కుక్కలవారితోట, మసీద్ సెంటర్, గాంధీ బొమ్మల సెంటర్ తదితర ప్రాంతాల్లో సోమవారం కేంద్ర బలగాలతో కలిసి పోలీస్ సిబ్బంది కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని, ప్రజలకు భరోసా కల్పించేందుకు కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్లంతా తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ ఎస్.జనార్ధన్ రాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు వలంటీర్ల రాజీనామా

నరసాపురం రూరల్: మండలంలోని యర్రంశెట్టివారిపాలెం, పెదమైనవానిలంక గ్రామాలకు చెందిన ఐదుగురు వలంటీర్లు సోమవారం వ్యక్తిగత కారణాలతో రాజీనామాలు చేసినట్లు ఎంపీడీఓ రమణరావు తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆయా వలంటీర్ల రాజీనామా ప్రతులను అందించారని ఆయన పేర్కొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రానికి మేలు

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



కొత్తనవరసపురం గ్రామంలో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే మన రాష్ట్రానికి మేలు జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం నరసాపురం మండలంలోని ఉదయం కొత్త నవరసాపురం గ్రామంలోనూ, సాయంత్రం సరిపల్లి గ్రామంలోనూ గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రచారం నిర్వహించారు. అందరినీ పలకరిస్తూనే తమ ప్రభుత్వాన్ని ఎందుకు మళ్లీ గెలిపించాలో? వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో పలు చోట్ల ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు గడపగడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచార కరపత్రాలను అందజేశారు. ప్రతి ఓటరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ఒక పక్క సంక్షేమాన్ని, మరోపక్క అభివృద్ధిని అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని, పార్టీలకతీతంగా, పారదర్శకంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకై క ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతోపాటు ప్రతి గ్రామంలో సంక్షేమంతోపాటు అభివృద్ధిని కూడ అందించామన్నారు. అవినీతికి తావు లేకుండా సంక్షమ పాలనను అందించిన ప్రభుత్వాన్ని మళ్లీ



సరిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

గెలిపించాలన్నారు. జగనన్న ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిందన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం పాలన, అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో ఒంటరిగా బరిలోకి దిగుతుంటే చంద్రబాబునాయుడు జనసేన, బీజేపీతో జట్టు కట్టారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో రాష్ట్రం అప్పుల పాలు అవుతుందని దుష్ప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల్లో గెలిస్తే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కంటే సంక్షేమ పథకాలు ఎక్కువగా ఇస్తానని హామీలివ్వడం ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు సాధ్యం కాని హామీలివ్వడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. ఈ ప్రచారంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలబడదాం



పేరుపాలెం సౌత్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న, శ్రీ కృష్ణంరాజు, డాక్టర్ అనిర్వన్న

మొగల్తూరు: ప్రజలందరికీ సంక్షేమం అందించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మనమందరం అండగా నిలబడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు కుమారుడు శ్రీ కృష్ణంరాజు, అల్లుడు డాక్టర్ అనిర్వన్నలు ఓటర్లను కోరారు. ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని పేరుపాలెం సౌత్‌లోని పలు ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ ఐదు సంవత్సరాల్లో గ్రామంలో జరిగిన అభివృద్ధి గురించి తెలియజేసే బ్రోచర్‌లను అందించారు. ప్రతి కుటుంబానికీ చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామంలో సముద్ర తీర ప్రాంతంలో 2020లో బీచ్ ఫెస్టివల్ నిర్వహించుకున్నామని, తీర ప్రాంత గ్రామాల నుంచి సముద్ర తీరానికి వెళ్లేందుకు రహదారులు అభివృద్ధి చేసుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లలో ఒక ఓటును అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు, మరో ఓటును పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లును అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుమాని విజయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి ఏసుబాబు, కంచర్ల బాబులు, ఓసూరి విజ్జిబాబు, కటికల సూర్యారావు, పోతుల రమేష్, కారుమించి జీవరత్నం, కారుమంచి కృపాల్, చెన్ను చిన్నమరాయుడు, కొప్పాడ నాగరాజు, తిరుమాని శ్రీను, మెండు వెంకటరత్న నాయుడు, ఉంగరాల పాణి, పోలిశెట్టి యుగందర్, కోడెల్లి వెంకట్రావు, కొల్లాబత్తుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దాళ్వాసాగు ఆశాజనకం



రామన్నపాలెంలో వరికోత కోస్తున్న కూలీలు



మొగల్తూరులో వరికోత మెషీన్ ద్వారా కోత కోస్తున్న దృశ్యం

మొగల్తూరు: మండలంలో దాళ్వా సాగు ఆశాజనకంగా ఉండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరిసాగు ఆలస్యంగా చేపట్టినా సాగునీరు సక్రమంగా అందడంతో పాటు వంతుల వారీ విదానం ప్రవేశపెట్టడంతో శివారు ప్రాంతానికి సాగు నీరందింది. మొగల్తూరు మండలంలో 1192 ఎకరాల్లో సాగు చేపట్టారు. 130 రోజులకు పంట చేతికోచ్చే 1153 రకం, 140 రోజులకు పంట చేతికొచ్చే 1121 రకం విత్తనాలు వినియోగించారు. అంతే కాక ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ రైతులకు సలహాలు, సూచనలు అందించడంతో పాటు ఆర్‌బీకే సూచించిన నాణ్యమైన విత్తనాలు వినియోగంచడం, మందులు తక్కువగా వినియోగించేలా అవగాహన కల్పించారు.మొగల్తూరు మండలంలో పదిహేను రోజులుగా వరి మాసూళ్లు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం కూడా రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు రంగం సిద్ధం చేసింది. మొగల్తూరు మండలంలో మొగల్తూరు 3, రామన్నపాలెంలో 2వ సచివాలయాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. గత ఏడాదిలానే ఎక్కువ మంది రైతులు వరి కోత యంత్రాలను వినియోగించేందుకు సిద్ధమవుతున్నారు.



ట్రాక్టర్‌తో తొక్కించేందుకు రోడ్డుపై వేసిన వరిపనలు

నేడు ఎన్నికల ప్రచారం ఇలా

నరసాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు మంగళవారం ఉదయం 7గంటల నుంచి నరసాపురం మండలంలోని కొప్పర్రు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఓ ప్రకటన విడుదల చేశాయి. అలాగే ప్రసాదరాజు గెలుపు కోరుతూ ఆయన కుమారుడు శ్రీకృష్ణంరాజు మంగళవారం ఉదయం 7 గంటల నుంచి మొగల్తూరు మండలంలోని రామన్నపాలెం గ్రామంలో ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రసాదరాజు సతీమణి శారదావాణి మంగళవారం ఉదయం 7 గంటల నుంచి పట్టణంలోని 31వ వార్డులోను అనంతరం మధ్యాహ్నం నుంచి 17వ వార్డులోనూ ప్రచారం నిర్వహించనున్నారు.

క్లుప్తంగా

ఆచంటలో సేవకుల ఆత్మీయ సమ్మేళనం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ఆచంట నియోజకవర్గ సేవకుల ఆత్మీయ సమావేశం సోమవారం రాత్రి ఆచంటలో నిర్వహించారు. సేవకులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమాన్ని మాజీ మంత్రి, ఆచంట అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. సమాజంలో శాంతి స్థాపనకు సేవకులు చేస్తున్న కృషిని అభినందించారు. సేవకులు అందరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ వైఎస్ విమలారెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మేడిద జాన్సన్, శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టరు మామిడిశెట్టి కృష్ణవేణి, నియోజకవర్గ వలంటీరు కన్వీనరు మేడపాటి అనురాధ రెడ్డి, యువ నాయకులు నరసింహరాజు పాల్గొన్నారు.

మందాలమ్మకు ప్రత్యేక పూజలు

పెనుగొండ: వడలి గ్రామ దేవత మందాలమ్మ జాతర మహోత్సవాలు సందర్భంగా మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. గ్రామస్థులు శ్రీరంగనాథరాజును ఘనంగా సత్కరించారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



లక్ష్మీపాలెంలో వైఎస్సార్ సీపీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ కవురు

యలమంచిలి: లక్ష్మీపాలెం గ్రామంలో తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన నాయకులు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ వైఎస్సార్ సీపీ జెండాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అని అన్నారు. ఆయన అమలు చేసిన పథకాలే నేడు ఇతర పార్టీల వారిని, తటస్తులను పార్టీలోనికి వచ్చేలా చేస్తున్నాయన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారంతా పాలకొల్లు ఎమ్మెల్యేగా గుడాల శ్రీహరి గోపాలరావు, నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాల విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుణ్ణం నాగబాబు సర్పంచ్ గటిగంటి మహేష్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లాడి ఏడుకొండలు, మోకా ప్రేమ్‌చంద్, లంకే సూర్యచంద్ర, పెసంగి ఏసు, పొన్నమండ నరసింహస్వామి, ఉండవల్లి చక్రవర్తి, జిల్లి నరసింహమూర్తి, కందికట్ల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలు నమ్మి మోసపోకండి



మార్టేరులో ప్రచారం నిర్వహిస్తున్న నరేష్ రాజు

పెనుమంట్ర: అమలు చేయలేని హామీలతో మేనిఫెస్టో పేరుతో ముందుకు వచ్చి మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేయాలని చూస్తున్న చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్‌రాజు అన్నారు. సోమవారం మార్టేరులో సర్పంచ్ మట్టా కుమారి రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార పాదయాత్రలో జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణితో కలిసి ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా రంగనాథరాజును, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు.

పథకాలు నిలవాలంటే జగన్ గెలవాలి



యలమంచిలి: మేడపాడులో జీపు పై ప్రచారం చేస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



పోడూరు: ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల



పాలకొల్లు అర్బన్: పూలపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు



పాలకొల్లు అర్బన్: పూలపల్లిలో బ్రోచర్ అందిస్తూ ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని కోరుతున్న ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల



పాలకొల్లు అర్బన్: పూలపల్లిలో ప్రచారం చేస్తున్న మేకా శేషుబాబు, గూడూరి జగదీష్, గుడాల మంగతాయారు

యలమంచిలి: గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అమలవుతున్న నవరత్నాల పథకాలు కొనసాగాలంటే మళ్లీ మనమంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. మండలంలోని మేడపాడు, ఆర్యపేట, యలమంచిలి, కలగంపూడి గ్రామాలలో సోమవారం ఆయన జీపు పై ప్రచారం చేశారు. అడగకుండా అమ్మ కూడా పెట్టదని సామెత అయితే అడగకుండా అన్ని పథకాలు ఇచ్చిన జగన్ ప్రజలందరికీ ఆపద్బాంధవుడు అన్నారు. ఆయనను తిరిగి ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్ర భవిష్యత్ బాగుంటుందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ఎన్నికలకు వస్తున్న కూటమి నాయకుల మాటలు విశ్వసిస్తే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అంధకారమవుతుందని గోపి గుర్తు చేశారు. ఈ ప్రచార యాత్రలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు గుర్రాల వెంకట్రావు, గంటా శాంతకుమారి, డేగల సూర్యప్రభ వెంకటేశ్వరరావు, గంధం సత్యకీర్తి, కుక్కల బాలచంద్రన్, ఉండ్రాజవరపు ఆంజనేయులు, మేడిది విజయ జ్ఞానమణి, దొంగ విజయ్‌కుమార్, మానుకొండ సోమరాజు, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, చివటపు నాగేశ్వరరావు, గుబ్బల శ్రీనివాస్, మోకా నరసింహారావు, పొత్తూరి విష్ణుప్రియ, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: సీఎం జగనన్నతోనే రాష్ట్రంలో వైఎస్సార్ కలలుగన్న సంక్షేమరాజ్యం సాధ్యమని పాలకొల్లు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి అన్నారు. పోడూరు మండలంలోని పాలకొల్లు నియోజవర్గం పరిధిలోని 8గ్రామాల్లో సోమవారం ఆయన ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలతో కలసి ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు. కొమ్ముచిక్కాలలో ర్యాలీ ప్రారంభమై వేడంగి, జిన్నూరు, మట్టపర్రు, పెనుమదం, వద్దిపర్రు, రావిపాడు, అప్పన్నచెరువు గ్రామాలమీదుగా ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు, మహిళలు ఎమ్మెల్యే అభ్యర్థి గోపికి, ఎంపీ అభ్యర్థి ఉమాబాలకు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల్లో రెండు ఓట్లను సీలింగ్‌ఫ్యాన్ గుర్తుపై వేసి తనను ఎమ్మెల్యేగా, గూడూరి ఉమాబాలను ఎంపీగా భారీమెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, మండల కన్వీనర్ పితాని చిన్నా, వైస్‌ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా...ప్రజా సేవ చేస్తా

పాలకొల్లు అర్బన్: ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేసుకుంటానని మీ ఇంటి బిడ్డగా తనను ఆశీర్వదించాలని నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల కోరారు. పాలకొల్లు మండలం పూలపల్లిలో సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు, ఉమాబాల అంబేద్కర్ విగ్రహానికి వేర్వేరుగా పూలమాలలు వేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు సమాన ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి వైపు నడిపించి సీఎం జగన్ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. సామాజిక న్యాయం పాటిస్తూ అతి సామాన్యురాలినైన తనకు ఎంపీ టికెట్ ఇచ్చిన సీఎం జగన్‌కి రుణపడి ఉంటానన్నారు. గుడాల గోపి భార్య మంగతాయారు, శేషుబాబు భార్య శశికళ ఇంటింటికీ తిరిగి మహిళలకు బొట్టు పెట్టి నవరత్నాల కరపత్రాన్ని ఓటర్లకు అందించి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని కోరారు. టీటీడీ పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, గూడూరి ఉమాబాల భర్త జగదీష్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ చెరుకూరి సత్యవర్మ (పండురాజు), డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ నాయకులు చిట్టూరి ఏడుకొండలు, గొర్ల శ్రీనివాస్, చేగొండి సూర్యప్రకాష్, కుంచిలపల్లి వినిస్ట‌్‌బాబు, నాయకులు ఉనికెల శ్రీనివాస్, పితాని మురళి, దొమ్మేటి వెంకన్న, గంటా వెంకన్న, అన్నవరపు వెంకటరమణ, దాసరి నాని, గుమ్మాపు సూర్యవరప్రసాద్, మద్దా చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత మాటలు నమ్మితే ఇక్కట్లు



పెనుగొండలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న శ్రీరంగనాథరాజు



పెనుగొండలో అనారోగ్యానికి గురైన వ్యక్తిని ప్రచారంలో పరామర్శిస్తున్న శ్రీరంగనాథరాజు

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: చంద్రబాబునాయుడు మోసపూరిత మాటలను నమ్మితే జన్మభూమి కమిటీల ద్వారా పేద ప్రజలు ఇక్కట్లకు గురవుతారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు హెచ్చరించారు. సోమవారం పెనుగొండలో బస్టాండ్ సెంటర్, చింతగింజలవారి వీధి, రెల్లీ వీధి, గుబ్బల గూడెం, జిలం చెరువు, ఇందిరాశాంతినగర్, మారేమ్మగూడెం, దొంగగూడెం, శాంతి నగర్‌ల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. పేదలకు సంక్షేమ పథకాలు నేరుగా ఎలాంటి పైరవీలు లేకుండా పారదర్శకంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ, వలంటీరు వ్యవస్థలను తీసుకువచ్చారన్నారు. దీంతో ఎవరి చుట్టూ తిరగకుండా పథకాల లబ్ధి నేరుగా పేదల ఖాతాల్లో జమ అవుతుందని అన్నారు. అయితే చంద్రబాబు, కూటమి నాయకులు నమ్మితే వారుకుయుక్తులు పన్ని వలంటీర్లుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే ప్రజలు నానావస్థలు పడుతున్నారన్నారు. ముఖ్యంగా అవ్వాతాతలు పడుతున్న అవస్థలు ప్రత్యక్షంగా నేడు కనిపిస్తున్నాయన్నారు. అంతే గాకుండా టీడీపీ అధికారంలోకి వస్తే మళ్లీ జన్మభూమి కమిటీ వచ్చి ప్రజలను పీడించుకొని తింటాయన్నారు. నియోజకవర్గంలో పితాని కుల సంఘాలను బెదిరిస్తున్నారని విమర్శించారు. ఓటమి కళ్ల ముందుకు కనిపిస్తుంటే నిద్రపట్టక పితాని దుష్ప్రచారాలకు తెర తీస్తున్నారని, వారి అనుచరులతోనూ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఎన్ని చేసినా ప్రజలకు వాస్తవాలు తెలుసునని, ఆచంట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ మరోసారి జెండా ఎగురవేయబోతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జెడ్పీటీసీ పోడూరి గోవర్ధన రామయ్య, ఎంపీటీసీ తాడి సుబ్బిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వ ర రెడ్డి, పంచాయతీ సభ్యులు పిల్లి చాముండి, దొమ్మేటి దేవి రాజేష్, పూతినీడి శ్రీను, వెలగల శ్రీనివాస రెడ్డి, ఆదిరెడ్డి సన్యాసిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, మండల కన్వీనర్లు నల్లిమిల్లి బాబిరెడ్డి, పలివెలశ్రీను, పార్టీ నాయకులు తానేటి రాంబాబు, చెవ్వేటి రాజు, వేండ్ర లీలా వెంకట రమణ, రాపాక చిట్టిబాబు, నౌడు దుర్గారావు, నూలి తాతాజీ, నూలి లక్ష్మణ్, సుధాకర్ రెడ్డి, ధనుం రెడ్డి, మేడపాటి చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పడగొట్టిన చోటే..నిలబెట్టి

- టీడీపీ హయాంలో నిధులు లేకుండా వాసవీ నివాస్ సత్రం కూల్చివేత
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వేగంగా నిర్మాణం



పెనుగొండలో రూ.1.50 కోట్లతో నిర్మించిన వాసవీ నివాస్ సత్రం



వాసవీ నివాస్ సత్రంలో సేద తీరుతున్న ఇతర ప్రాంతాల భక్తులు

పెనుగొండ: ప్రసిద్ధిగాంచిన శ్రీనగరేశ్వర మహిషాసుర మర్ధనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలోని గత ప్రభుత్వంలో ఎలాంటి నిధులు మంజూరు కాకుండా ఉపయోగకరంగా ఉన్న వాసవీ నివాస్ సత్రాన్ని కూల్చివేసి భక్తులను నిరాశ్రయులు చేశారు. ఆచంట నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రాతినిధ్యం వహించిన ఐదేళ్ల కాలంలోనే రూ.1.50 కోట్లు నిధులతో వాసవీ నివాస్ సత్రాన్ని పూర్తి చేసి ఆర్యవైశ్యుల మనస్సులను గెలుచుకున్నారు. వాసవీ నివాస్ సత్రం వాసవీ భక్తులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉండేది. సత్రంలో నిత్యాన్నదానం నిర్వహించడంతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సేద తీరేవారు. అయితే సత్రం నిరుపయోగంగా ఉందని, అధునాతన సత్రం నిర్మాణం చేపడతామంటూ నిధులు లేకుండా ఉపయోగంలో ఉన్న సత్రాన్ని కాస్తా కూల్చేశారు. ఆర్యవైశ్యుల నుంచి వ్యతిరేకత రావడంతో కూలిపోయే ప్రమాదం ఉండడం వల్ల తొలగించడం జరిగిందంటూ నమ్మబలికారు. ఈ తరుణంలో గత ప్రభుత్వంలో ఎంతకూ నిధులు మంజూరు కాకపోవడంతో పుష్కర నిధులలో రూ.20 లక్షలతో చిన్న పాటి కార్యనిర్వహణాధికారి కార్యాలయ నిర్మాణం చేసి చేతులు దులుపుకున్నారు.

వైఎస్సార్ సీపీ హయాంలో..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంత్రిగా చెరుకువాడ శ్రీరంగనాథరాజు బాధ్యతలు చేపట్టినపుడు ఆలయంలోని వాసవీ నివాస్ సత్రం విషయం పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆర్యవైశ్యుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని రూ.1.50 కోట్లు నిధులు మంజూరు చేయడంతో సత్రాన్ని పునర్నిర్మించారు. 15 గదులతో పాటు, కార్యాలయ విభాగం వాసవీ నివాస్ సత్రంలో నిర్వహిస్తున్నారు. దీంతో పాటు భారీ సైజు హాలు నిర్మించడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు హాలులోనూ ఉచితంగా సేద తీరుతున్నారు. నిర్వహణ రుసుం చెల్లించిన వారికి వాసవీ నివాస్ సత్రంలో గదులు అద్దెకు ఇస్తున్నారు. వాసవీ నివాస్ సత్రం అందుబాటులోకి రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వేయడానికి క్యూలైన్లో వేచి ఉన్న ఉద్యోగులు

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. సోమవారం స్థానిక ఎంఎంకేఎస్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్‌ల కోసం పోలింగ్ బూత్‌లు ఏర్పాటుచేశారు. మొత్తం 5 బూత్‌లను ఏర్పాటు చేసినట్టు ఆర్‌ఓ ఆర్‌ఎస్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ పోలింగ్ 6,7,8 మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ నిర్వహించారు. మొత్తం పోస్టల్ ఓటర్లు 2113 మంది ఉన్నారు. సోమవారం జరిగిన మొదటిరోజు పోలింగ్‌లో 1357 మంది ఉద్యోగులు తమ ఓటును వినియోగించుకున్నారు. మొదటి రోజు సాయంత్రం పోలింగ్ సమయం ముగిసిన తరువాత గేటు లోపల ఉన్న ఓటర్లను మినహాయించి గేట్లు మూసివేశారు. పోలింగ్ మొత్తం ముగిసిన తరువాత పోలింగ్ బాక్స్‌లను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలించారు. అలాగే కొంతమంది ఉద్యోగులకు ఓటరు స్లిప్‌లు అందకపోవడంతో ఓటర్ లిస్ట్‌లో ఓట్లు ఉండి పోస్టింగ్ ఆర్డర్ కాపీ చూపించిన ఉద్యోగులకు వెంటనే ఫారం 12 ద్వారా ఓటు కల్పించడం జరిగిందని ఆర్వో తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రాల వద్దకు వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు, టీడీపీ అభ్యర్థి నిమ్మల రామానాయుడులతో పాటు వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు సంబంధించిన నాయకులు పోలింగ్ సరళిని పరిశీలించారు.

పెనుగొండలో...

పెనుగొండ: నియోజకవర్గంలో తొలిరోజు పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని 748 మంది వినియోగించుకొన్నారని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు తెలిపారు. సోమవారం ఆచంటలోని ఎంవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభించారు. నియోజకవర్గంలో ఎన్నికల్లో విధుల్లో ఉన్న వారికి 1439 మందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించారు. అదేవిధంగా ఇతర నియోజకవర్గంలో 138 ఉద్యోగులు వీటిలో ఉన్నారు. ఇతర జిల్లాలకు చెందిన వారు 107 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. ఐదు నిర్వహించిన ఫెసిలిటేషన్ సెంటర్లో అభ్యర్థుల తరఫు ఏజెంట్లు హాజరయ్యారన్నారు. రిటర్నింగ్ అధికారి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

మల్లికార్జునుడి సేవలు చిరస్మరణీయం

యలమంచిలి: పీఈటీగా, పీడీగా ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దిన గుబ్బల మల్లికార్జునుడి అకాలమరణం తీరనిలోటని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పోలిశెట్టి క్రాంతికుమార్ అన్నారు. దొడ్డిపట్ల హైస్కూల్‌లో పీడీగా పని చేస్తూ ఇటీవల గుండెపోటుతో మరణించిన గుబ్బల మల్లికార్జునుడు సంతాప సభ సోమవారం హైస్కూల్‌లో హెచ్‌ఎం రామేశ్వరపు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభ లో క్రాంతి కుమార్ మల్లికార్జునుడి సేవలను కొనియాడారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



యాళ్లవానిగరువులో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్‌కి కరపత్రం అందజేస్తున్న బూత్ నాయకులు

పాలకొల్లు అర్బన్: ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఓటు ద్వారా బాబా సాహెబ్ బీఆర్ అంబేడ్కర్ కల్పించారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ చెప్పారు. పాలకొల్లు మండలం యాళ్లవానిగరువులో బూత్ కన్వీనర్ నల్లి నాగరాజు, పలువురు మహిళలు సోమవారం ఫ్యాన్ గుర్తు కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ ఆనందప్రకాష్ ఇంటికి కూడా వెళ్లి కరపత్రాలను అందజేసిన సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, ఆరోగ్యం, గృహం ఉచితంగా అందించాలని అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని వివరించారు.

గుత్తులవారిపేటలో

పట్టణంలోని గుత్తులవారిపేటలో వార్డు ఇన్‌చార్జ్ శీలం సూరిబాబు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ఓటర్లకు కరపత్రాలను పంచి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు అడబాల వెంకటరమణ, కర్రా జయసరిత, జోగి వెంకటేశ్వరరావు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

